క్లుప్తంగా

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

విజయనగరం ఫూల్‌బాగ్: ఆటో, మోటార్ వాహన డ్రైవర్లకు పీఎఫ్, ఈఎస్సై, పెన్షన్‌తో కూడిన సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని ఏపీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. వామనమూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో వాసు, రామకృష్ణ, ఈశ్వరరావు, తిరుపతిరావు, యు. రాజు, తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థం క్షేత్రాన్ని సందర్శించిన కొమ్మినేని



కొమ్మినేనికి ఆశీర్వచనాలు అందజేస్తున్న అర్చకులు

నెల్లిమర్ల రూరల్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామస్వామి వారి దేవస్థానాన్ని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం శ్రీనివాసరావును ఆహ్వానించి, ప్రత్యేక పూజలు చేయించారు. అలాగే క్షేత్ర మహాత్యాన్ని వివరించారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన రామతీర్థ క్షేత్రాన్ని దర్శించుకోవడం తన పూర్వజన్న సుకృతమని కొమ్మినేని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతిక విద్యతోనే భవిష్యత్



మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ రమణ

పూసపాటిరేగ: సాంకేతిక విద్యతోనే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ ఉందని శ్రీనివాస కళాశాల డైరెక్టర్ పి. రమణ అన్నారు. శ్రీనివాస పాలిటెక్నికల్ కళాశాల వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రోజులలో విద్యార్థులకు అందించేందుకు స్కిల్ డవలప్‌మెంట్ కోర్సులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. ఉద్యోగ సాధనకు టెక్నికల్ కోర్సుల అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన తప్పనిసరి



నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

విజయనగరం టౌన్: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక మయూరీ జంక్షన్ సమీపంలో ఉన్న షిర్డీసాయి పెట్రోల్ బంక్ వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ పి.మహేష్, ఎస్.రామారావు, ఆర్.శ్రావణ్‌కుమార్, సీహెచ్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు రావాడలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

భోగాపురం: మండలంలోని రావాడ గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించనున్నట్లు అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ దాసరి బంగారయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు నిర్వహించే శిబిరంలో ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

ధర్నా విజయవంతం చేయండి

విజయనగరం ఫూల్‌బాగ్: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఈ నెల 29న విజయవాడ ధర్నాచౌక్ వద్ద ఏపీటీఎఫ్ (1938) ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ. సదాశివరావు, జిల్లా అధ్యక్షుడు డి. ఈశ్వరరావు కోరారు. బుధవారం స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి, పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో ఎన్‌వీ పైడిరాజు, ఆర్. కృష్ణ, వై. మధుసూదనరావు, వి. అప్పలరాజు, కె. మధుసూదనరావు, ఎస్. కూర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యాంధ్రప్రదేశ్

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



నెల్లిమర్ల రూరల్: సీతారామునిపేటలో మందుల కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు



విజయనగరం: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, డీఎంహెచ్‌ఓ భాగ్యరేఖ, తదితరులు



విజయనగరం: మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది



డెంకాడ: చింతలవలసలో విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లను అందజేస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ, తదితరులు



పూసపాటిరేగ: పేరాపురంలో వృద్ధురాలికి కళ్లద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, తదితరులు



విజయనగరం రూరల్: ఎంపీపీ అప్పలనాయుడుకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

విజయనగరం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత చేరువ చేసేందుకు ఇదో బృహత్తర కార్యక్రమమని తెలిపారు. నగరంలోని కమ్మవీధి ప్రాంతంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రతి శిబిరాన్ని పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. శిబిరానికి విచ్చేసిన ప్రజలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత సరళతరమైన ఆరోగ్య సేవలు అందుతున్నాయన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటికి తీసుకొచ్చారని గుర్తు చేశారు. అలాగే ఆరోగ్య సేవలను కూడా విస్తృత పరిచేందుకు క్షేత్ర స్థాయిలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ గుజ్జల నారాయణరావు మాట్లాడుతూ, నగరంలో ఇప్పటి వరకు ఏడుచోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించగా.. ఎనిమిదో శిబిరం తమ డివిజన్‌లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భాస్కరరావు, కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, ప్రజారోగ్య అధికారి కొండపల్లి సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు : ఎమ్మెల్యే బడ్డుకొండ

పూసపాటిరేగ: పేదలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందించాలనే ధ్యేయంతో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని పేరాపురం సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా 518 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. అలాగే కంటివెలుగు పథకంలో భాగంగా 30 మందిని పరీక్షించి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ, పేదవాడి ఆరోగ్యానికి రక్షణగా జగనన్న ఆరోగ్య సురక్ష నిలుస్తోందన్నారు. మారుమూల గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనేది సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆలోచన అని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి. అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, సర్పంచ్ రౌతు శ్రీరామ్మూర్తి, ప్రజాప్రతినిధులు మహంతి జనార్దనరావు, కోరాడ మహేష్, ఎంపీడీఓ ఎం. రాధిక, తహసీల్దార్ ఇ. భాస్కరరావు, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, వైద్యాధికారి భాగ్యరేఖ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఎంతో ప్రయోజనం

డెంకాడ: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలు ఎంతో మందికి ప్రయోజనకరంగా ఉంటున్నాయని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు అన్నారు. మండలంలోని చింతలవలస-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 400కి సాధారణ, 55 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార శిబిరాన్ని పరిశీలించారు. అలాగే విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ స్వరూపారాణి, జేసీఎస్ కన్వీనర్ సారిక గౌరి, వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్... అదే జగనన్న లక్ష్యం

విజయనగరం రూరల్: ప్రతి ఇంటికీ ఉచిత వైద్య సేవలు అందించి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని బియ్యాలపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సచివాలయం పరిధిలో 24 గంటలూ వైద్య సేవలు అందించడానికి వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి జిల్లా వాసులు రుణపడి ఉంటారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో పాటు విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డి.తిరుపతినాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, రాకోడు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.జగదీష్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎస్.సత్తిరాజు, వైద్యులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శం

నెల్లిమర్ల రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికి ఆదర్శమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని సీతారామునిపేటలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఖరీదైన వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందజేస్తే.. ఆయన కుమారుడు జగన్ మోహన్‌రెడ్డి వివిధ రకాల వ్యాధులను వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో చేర్చి కోట్లాది మంది పేదలకు లబ్ధి చేకూర్చారని చెప్పారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, టూరిజం బోర్డు డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచ్ రాంబార్కి రామలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు మిరప లక్ష్మి, గ్రామ పెద్దలు రాంబార్కి రామారావు, మిరప నారాయణరావు, అట్టాడ శ్రీనివాసరావు, పరిసినాయుడు, వైద్యులు సాయిరాం, నందిని, తదితరులు పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం



42వ డివిజన్‌లో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, నగర మేయర్, స్థానిక కార్పొరేటర్లు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- 39, 42 డివిజన్‌లలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

విజయనగరం: కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా నూతన కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి, ప్రారంభోత్సవాలు చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 39, 42 డివిజన్ల పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి బుధవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 39వ డివిజన్‌లోని బొబ్బాదిపేట, గౌతమీనగర్‌లో రూ.9 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయగా.. 42వ డివిజన్ దండుమారమ్మ ఆలయం ప్రాంతంలో రూ.23 లక్షలతో నాలుగు చోట్ల నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ, సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దాలన్న ధ్యేయంతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని చెప్పారు. కార్పొరేషన్ స్థాయికి తగ్గట్టుగా నగరాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. కార్పొరేటర్ పిన్నింటి కళావతి మాట్లాడుతూ, తమ డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డిని, శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్రస్వామిని ప్రజలు మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు పిన్నింటి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మాది ప్రజలు మెచ్చిన పాలన..

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నగర మేయర్, తదితరులు



విజయనగరం రూరల్: బుక్‌లెట్లు అందజేస్తున్న కోలగట్ల కృష్ణారావు, సర్పంచ్ జగదీశ్వరి

విజయనగరం: వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రజలు మెచ్చిన పాలన సాగుతోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఇందులో భాగంగానే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. నగరంలోని 3వ డివిజన్ ఫూల్‌బాగ్ కాలనీలో వాడవీధి పార్క్ నుంచి బుధవారం ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఒక్కో కుటుంబం పొందిన లబ్ధిని తెలియజేస్తూ ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. అలాగే ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు పొందని వారి వివరాలు తెలుసుకుని, వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ప్రజలు తెలియజేసిన పలు సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోలగట్ల ఆదేశించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు వజ్రపు శ్రీనివాసరావు, మెండ రమణారావు మాట్లాడుతూ, తమ డివిజన్‌లో గడప గడపకు.. కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, విజయనగరం కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, 2వ డివిజన్ కార్పొరేటర్ బండారు ఆనందరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే..

విజయనగరం రూరల్: గ్రామాల్లో మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించడానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కోలగట్ల కృష్ణారావు, విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని సారిక సచివాలయం పరిధి గుండాలపేట పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోలగట్ల కృష్ణారావు, ఎంపీపీ అప్పలనాయుడు, సర్పంచ్ కంది జగదీశ్వరి, ఎంపీడీఓ డి.తిరుపతినాయుడు ఇంటింటికి వెళ్లి నాలుగేళ్లలో వారికి ప్రభుత్వం నుంచి మంజూరైన సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అవినీతికి తావు లేకుండా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవిగా దుర్గాదేవి



విజయనగరం టౌన్: వనంగుడిలో అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిస్తున్న దుర్గాదేవి



విజయనగరం టౌన్: లలితాదేవిగా భక్తులకు దర్శనమిస్తున్న కనకమహాలక్ష్మి

విజయనగరం టౌన్: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా స్థానిక రైల్వేస్టేషన్ వద్దనున్న పైడితల్లి అమ్మవారి ఆలయంలో కొలువైన దుర్గాదేవి బుధవారం అన్నపూర్ణాదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వేద పండితుడు వెలువలపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్ర కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమాలను ఆలయ ఈఓ సుధారాణి పర్యవేక్షించారు. అదేవిధంగా సిటీ బస్టాండ్ వద్దనున్న కనక మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు లలితాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు వీకే గాయత్రీశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పేరాపురంలో ప్రత్యేక పూజలు

పూసపాటిరేగ : మండలంలోని పేరాపురంలో కొలువైన దుర్గాదేవికి నెల్లిమర్ల శాసనసభ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి. అప్పలనాయుడు, సర్పంచ్ రౌతు శ్రీరామ్మూర్తి, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్దనరావు, కోరాడ మహేష్,తదితరులు పాల్గొన్నారు.



పూసపాటిరేగ : దుర్గాదేవికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనాయుడు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, తదితరులు

విద్యారంగానికి పెద్దపీట

- చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సరిసహస్ర



రెడ్డి మౌనికకు ఆర్థిక సహాయం అందజేస్తున్న బడ్డుకొండ ప్రదీప్, సిరిసహస్ర

నెల్లిమర్ల: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్ర అన్నారు. బుధవారం స్థానిక సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చిన్న శ్రీను సోల్జర్స్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సిరిసహస్రతో పాటు ఎమ్మెల్యే కుమారుడు బడ్డుకొండ ప్రదీప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ, చిన్న శ్రీను సోల్జర్స్ తరఫున సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం సిరిసహస్ర మాట్లాడుతూ, ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగన్నారు. పిల్లల చదువుల కోసం జగనన్న ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఆడ పిల్లలకు 50% రిజర్వేషన్ కల్పిస్తోందని చెప్పారు. అమ్మాయిలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే బాగా చదివిన వారికి సైకిళ్లు అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే సౌతాఫ్రికాలో జరిగిన ప్రపంచ టెన్నికాయిట్ చాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన రెడ్డి మౌనికను సత్కరించి రూ.10 వేల నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ, తాను సౌతాఫ్రికా వెళ్లేందుకు డబ్బులు సరిపడా లేవని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు చెప్పగానే రూ. లక్ష నగదు, కావాల్సిన కిట్లు అందజేశారని చెప్పింది. తనకు సహకరించిన మజ్జి శ్రీనివాసరావుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, కళాశాల సిబ్బంది, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి



కీర్తనలు ఆలపిస్తున్న కళాకారిణి

విజయనగరం టౌన్:

పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవంలో భాగంగా చదురుగుడి ఆవరణలో బుధవారం రాత్రి సప్తస్వర సంగీతాలయం ఆధ్వర్యంలో తమ్మిన సిస్టర్స్ నిర్వహించిన శాస్త్రీయ సంగీత కచేరి ఆద్యంతం ఆహూతులను అలరించింది. ఆలయ ఈఓ సుధారాణి, సిబ్బంది తమ్మిన సిస్టర్స్‌ను దుశ్శాలువతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు.